ప్రజాశక్తి

శనివారం 20 డిసెంబర్ 2025

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

ఉపాధి హామీ ఊపిరి తీయొద్దు

◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ◆ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద భారీ నిరసన



జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న వి.శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన ఆర్ఎస్ఎస్ గాడ్సే వారసులైన నేటి పాలకులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి ఆ చట్టం ఊపిరిని తీసేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. ఉపాధి హామీ చట్టం పేరును 'విజి - జిఆర్ఎఎం జి'గా మార్చి సవరణలు చేపట్టడాన్ని ఖండిస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బిజెపి తూట్లు పొడిచిందన్నారు. రామ్ జి పేరుతో పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ఎందుకు పెట్టలేకపోతున్నారని కేంద్రాన్ని నిలదీశారు. 2005లో యుపిఎ ప్రభుత్వ హయాంలో వామపక్ష ఎంపీల మద్దతు ఇచ్చిన నేపథ్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిందని, గ్రామీణ పేదలకు పని దినాలు గ్యారెంటీ కల్పించిందని గుర్తుచేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీకి నిధులు కేటాయింపు తగ్గించడంతోపాటు పని దినాలను గ్యారెంటీ లేకుండా చేసిందన్నారు. జి రాంజీగా పేరు మార్చి 125 రోజులు పని దినాలు పెంచుతున్నామని, ఇది గొప్ప పథకమని బిజెపి అవాస్తవాలు చెబుతోందన్నారు. 'ఉపాధి హామీ' విషయంలో రాష్ట్రాలపై భారం మోపడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే వ్యవసాయ పనులు లేక గ్రామీణ పేదలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలిపారు. భూస్వాములకు చవక లేబరును అందించేందుకు ప్రస్తుతం ఉపాధి హామీకి సవరణలు చేశారన్నారు. బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో ఏకపక్షంగా ఉపాధి హామీపై తీసుకున్న నిర్ణయాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. గ్రామీణ పేదలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దీనికి నిధులు కేంద్రమే భరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదలు చేసే పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు. నిరసన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, రమాదేవి, ప్రభాకరరెడ్డి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ధనలక్ష్మి, బి.పద్మ పాల్గొన్నారు.



సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్ తదితరులు

నేడు తాళ్లపాలెంలో చంద్రబాబు పర్యటన

◆ 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర'లో ప్రజలనుద్దేశించి ప్రసంగం
◆ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

ప్రజాశక్తి - అనకాపల్లి, కశింకోట రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం కశింకోట మండలంలోని తాళ్లపాలెంలో తలపెట్టిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు. తాడేపల్లిలోని ఆయన నివాసం నుంచి 10 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 11.15 గంటలకు తాళ్లపాలేనికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో సిఎం పర్యటనా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్‌సి తుహిన్ సిన్హా, సిఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ పరిశీలించారు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తదితరులు పలు సూచనలు చేశారు. వారంతా బంగారయ్యపేట సభా ప్రాంగణం వద్దనున్న హెలీప్యాడ్‌ను పరిశీలించారు. సిఎం పర్యటన నేపథ్యంలో 1500 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి తుహిన్ సిన్హా తెలిపారు. సిఎం ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొంటారని, మిగతా 2లో..

ఔషధ పరిశోధన, ఉత్పత్తిలో భారత్ కీలకం

▶ వార్త 4లో..

సుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించి తెరిపించాలి

▶ వార్త 2లో..

లేబర్ కోడ్స్ కార్మికుల పాలిట యమపాశం

▶ వార్త 8లో..

ఉత్సాహంగా డాక్టర్స్ టేబుల్ టెన్నిస్ టోర్నీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగరంలోని పోర్ట్ స్టేడియం ప్రాంగణంలో ఉన్న 'విక్టరీ టేబుల్ టెన్నిస్ అకాడమీ'లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి వైద్యుల టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ శుక్రవారం అత్యంత ఉత్సాహంగా సాగింది. వృత్తిపరమైన ఒత్తిడిని పక్కన పెట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైద్యులు తమ క్రీడా ప్రతిభను ఈ వేదికపై చాటారు. ఈ టోర్నమెంట్‌కు మహాత్మా గాంధీ కేన్సర్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ మురళీకృష్ణ, విజన్ ట్రీ ఐ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మధు స్పాన్సర్లుగా వ్యవహరించి, క్రీడలను ప్రోత్సహించారు. క్రీడలు ఆరోగ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని, వైద్యులు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు.

హోరాహోరీగా సాగిన ఫైనల్స్

వివిధ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో వైద్యులు పట్టుదలగా తలపడ్డారు. ముఖ్యంగా 40 ఏళ్ల పైబడిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో మిగతా 2లో..



అవార్డులతో హిందుస్థాన్ షిప్‌యార్డు అధికారులు

హెచ్‌ఎస్ఎల్‌కు రెండు అవార్డులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) మరోసారి తన సత్తా చాటింది. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన ఐదో పిఎస్‌యు ట్రాన్స్‌ఫర్మేషన్ వార్షిక అవార్డుల వేడుకలో రెండు కీలక అవార్డులను దక్కించుకుంది. షిప్‌బిల్డింగ్ రంగంలో సంస్థ ప్రవేశపెట్టిన వినూత్న మార్పులు, డిజిటలైజేషన్ ప్రక్రియలకుగాను అవి దక్కాయి. ఇన్నోవేషన్ ఇంపాక్ట్ అవార్డు (గోల్డ్) బల్క్‌హెడ్‌ల తయారీలో 'ఇన్-హౌస్ డై సెట్ మోడిఫికేషన్' ద్వారా సాధించిన సాంకేతిక ఆవిష్కరణకు దక్కింది. డిజిటల్ డైనమో అవార్డు (సిల్వర్) స్టీల్ కట్ ముక్కలను క్యూఆర్ బార్‌కోడింగ్ ద్వారా క్రమబద్ధీకరించే డిజిటల్ విధానానికిగాను లభించింది. హిందుస్థాన్ షిప్‌యార్డ్ తరపున చీఫ్ జనరల్ మేనేజర్ (ప్రొడక్షన్) ఎన్.అశోక్ కుమార్, మేనేజర్ పి.నరేష్ రవి కుమార్ ఈ అవార్డులను స్వీకరించారు. అత్యాధునిక సాంకేతికత, డిజిటల్ పరిజ్ఞానంతో నౌకానిర్మాణ రంగంలో కార్యకలాపాలను మరింత వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు తెలిపారు.

సుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించి తెరిపించాలి

సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు
సిఎం చంద్రబాబుకు విజ్ఞప్తి

ప్రజాశక్తి - అనకాపల్లి : ఈ నెల 20న అనకాపల్లి జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో మూసివేసిన సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని, బల్క్‌డ్రగ్ పార్కును రద్దు చేయాలని, ప్రజలు, రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో సహకార రంగంలో కీలక పాత్ర పోషించిన తాండవ, ఏటికొప్పాక, తమ్మపాల, గోవాడ సుగర్ ఫ్యాక్టరీలు మూతపడడంతో వేలాది మంది రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయారన్నారు. ఈ ఫ్యాక్టరీలను ఆధునీకరించి తిరిగి తెరిపిస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు హామీనిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయకపోవడమంటే రైతులు, కార్మికులను మోసం చేయడం తప్ప మరొకటికాదని తెలిపారు. ఈ ఏడాది గోవాడ ఫ్యాక్టరీ క్రషింగ్ నిలిపివేయడంతో చెరుకును శ్రీకాకుళం జిల్లా సంకిలి చక్కెర కర్మాగారానికి బలవంతంగా తరలించే పరిస్థితి తీసుకువచ్చారన్నారు. ఇది రైతులపై ప్రత్యక్ష దాడి తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు. గోవాడ ఫ్యాక్టరీ టన్నుకు రూ.3151 చెల్లించగా, ఈ ఏడాది సంకిలి యాజమాన్యం రవాణా ఖర్చులు మినహాయించి కేవలం రూ.2800 చెల్లిస్తామని చెబుతోందని తెలిపారు. వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగిన ఈ సమయంలో ధర తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు నేటికీ చెల్లించకపోవడంతో వారు ఆర్థికంగా తీవ్ర కష్టాల్లో ఉన్నారన్నారు. సుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తే వేలాది కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని, జిల్లా ఆర్థికంగా బలపడుతుందని తెలిపారు. అయినా ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కార్పొరేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

నక్కపల్లి మండలం రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు చేయాలనే నిర్ణయం ప్రజా వ్యతిరేకమైనదన్నారు. ఈ ప్రాజెక్టుతో పర్యావరణానికి తీవ్ర విఘాతమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, మత్స్యకారులు వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి అభిప్రాయాలను పట్టించుకోకుండా ముందుకు సాగడం అన్యాయమన్నారు.

జిల్లాలో అనేక ప్రాంతాల్లో భూ నిర్వాసితుల సమస్యలు, అసైన్డ్, పోడు భూములకు పట్టాలు, ఇళ్ల స్థలాల కొరత, సాగునీటి సమస్యలు, ప్రధాన రహదారులైన అనకాపల్లి-చోడవరం, నర్సీపట్నం-చోడవరం రోడ్ల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన కేవలం ప్రచార కార్యక్రమంగా కాకుండా జిల్లా ప్రజలకు మేలు చేసేదిగా ఉండాలన్నారు.

మొదటి పేజీ తరువాయి..

నేడు తాళ్లపాలెంలో చంద్రబాబు పర్యటన

ఎస్‌డబ్ల్యుపిపి సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్‌ను సందర్శిస్తారని, ప్రజా వేదికలో భాగంగా సమావేశం నిర్వహిస్తారని, పార్టీ కార్యకర్తలతో సమావేశం ఉంటుందని తెలిపారు. అనకాపల్లిలోని జలగలమధుం వద్ద అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వమూ వహించకుండా క్షేత్రస్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఉత్సాహంగా డాక్టర్స్ టేబుల్ టెన్నిస్ టోర్నీ

డాక్టర్ ఎ.సర్వభౌమ డాక్టర్ శుభకృష్ణపై ఐదు సెట్ల పాటు పోరాడి ఉత్కంఠభరిత విజయాన్ని అందుకున్నారు. మహిళల అండర్-40 విభాగంలో డాక్టర్ జేబా అర్షియా తన ఆధిపత్యాన్ని చాటుతూ విజేతగా నిలిచారు. అండర్-40 విభాగం మహిళల సింగిల్స్‌లో డాక్టర్ జేబా అర్షియా, పురుషుల సింగిల్స్‌లో డాక్టర్ రాజశేఖర్ ఛాంపియన్లుగా నిలిచారు. 40 ఏళ్ల పైబడిన విభాగం మహిళల్లో డాక్టర్ అరుణ సురేంద్రన్, పురుషుల్లో డాక్టర్ ఎ.సర్వభౌమ విజయం సాధించారు. డబుల్స్ విభాగంలో మహిళల డబుల్స్‌లో డాక్టర్ జేబా అర్షియా అండ్ డాక్టర్ సిరి జోడి విజేతలుగా నిలవగా, పురుషుల డబుల్స్‌లో డాక్టర్ అశోక్ అండ్ డాక్టర్ రాజశేఖర్ జంట గెలుపొందింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో డాక్టర్ అశోక్ అండ్ డాక్టర్ సరజిత జోడి విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది.



క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రారంభ వేడుకలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తదితరులు

ఘనంగా క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న 11వ ప్రాపర్టీ ఎక్స్‌పో శుక్రవారం గాదిరాజు ప్యాలెస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ ఎక్స్‌పోలో నివాస అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ఓపెన్ ప్లాట్లు, వాణిజ్య స్థలాలు, సరసమైన ధరల నుంచి ప్రీమియం విభాగాల వరకు విస్తరించిన గృహ ప్రాజెక్టులతో మొత్తం 71 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ప్రముఖ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ప్రత్యేక స్టాళ్ల ద్వారా పోటీ వడ్డీ రేట్లు, ప్రత్యేక రాయితీలు, తక్షణ గృహ రుణ ఆమోదాలతో సేవలు అందిస్తున్నాయి. రాష్ట్ర ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల వల్ల నిర్మాణ రంగం నిలువు వృద్ధి సాధించడంతో పాటు గణనీయమైన ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టుల అమలుతో గృహ కొనుగోలుదారుల్లో నమ్మకం పెరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ రంగం దేశ జీడీపీలో కీలక పాత్ర పోషిస్తోందని ఎస్‌బిఐ విశాఖపట్నం డీజీఎం రాహుల్ సాంకృత్య పేర్కొన్నారు. విశాఖపట్నం వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఆస్తి కొనుగోలుదారులకు ఈ ప్రాపర్టీ ఎక్స్‌పో ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ వి.ధర్మేందర్ తెలిపారు. ఇటీవలి ప్రభుత్వ సంస్కరణలతో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ ఊపందుకుంటోందని క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ అధ్యక్షుడు ఇ.అశోక్ కుమార్ అన్నారు. కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర అభివృద్ధి వేగం, నాణ్యమైన రియల్ ఎస్టేట్‌పై పెరుగుతున్న డిమాండ్‌కు ఈ ఎక్స్‌పో నిదర్శనమని కన్వీనర్ గోవింద రాజు తెలిపారు. ప్రత్యేక ధరలు, స్పాట్ బుకింగ్ రాయితీలు, సౌకర్యవంతమైన చెల్లింపు విధానాలు, ముందస్తు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు, ప్రభుత్వ ఐటిఐ డ్రాఫ్ట్‌మన్ సివిల్ ట్రేడ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కె.సుబ్బరాజు స్మారక అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ కార్యదర్శి వి.శ్రీను. ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్‌రావు, గంటా శ్రీనివాస రావు, వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్ రాజు, విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ఎంవి.ప్రణవ్ గోపాల్, సహా ఇతర కార్యవర్గ సభ్యులు హాజరై స్టాళ్లను సందర్శించారు.

ఆహార పరిశుభ్రత, నాణ్యతపై శిక్షణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆహార పరిశుభ్రత, వాటి నాణ్యతపై ఆహార తయారీదారులకు అవసరమైన శిక్షణ ఇస్తామని జిల్లా అసిస్టెంట్ ఫుడ్‌కంట్రోలర్ కల్యాణచక్రవర్తి శుక్రవారం మీడియాకు తెలిపారు. ఇటీవల అమరావతి దరి మంగళగిరిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆహారభద్రతాధికారులకు ఫుడ్‌సేఫ్టీ కమిషనర్ వీరపాండ్యన్ ఆధ్వర్యంలో ఆహార పరిశుభ్రత, నాణ్యత, భద్రత అనే అంశాలపై శిక్షణ నిర్వహించారన్నారు. కార్యక్రమంలో తమకు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షకుడు డాక్టర్ దినేష్ ఆహార భద్రతకు సంబంధించిన పలు విషయాలపై శిక్షణ ఇచ్చారన్నారు. విశాఖ నగరంలో ఉన్న ఆహార తయారీదారులకు పరిశుభ్రత,ముడి పదార్థాల నాణ్యత, ప్యాకింగ్ జాగ్రత్తలు తదితర విషయాలపై త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆహార తయారీ దారుల ఆధార్ నంబర్స్, ఫోన్‌నంబర్స్ తీసుకుని వాటిని తమ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తామన్నారు. అనంతరం వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్ కూడా ఇస్తామన్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను వచ్చే నెల విడుదల చేస్తామన్నారు.

21 వినతులు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ: జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 21 వినతులు వచ్చాయని జివిఎంసి చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు తెలిపారు.

శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సిపిలు, డిసిపిలు, ఎసిపిలతో ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వినతులను సత్వరం పరిష్కరిస్తామని ప్రభాకరరావు తెలియజేశారు.

ఉద్యోగ విరమణ చేసిన రోజునే పెన్షన్ ప్రయోజనాలు

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేసిన వెంటనే పింఛన్ ప్రయోజనాలు అందజేయాలనే కృతనిశ్చయంతో ఉన్నామని రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతిప్రియ పేర్కొన్నారు. శుక్రవారం వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన పెన్షన్ అదాలత్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల నుంచే కొన్ని విభాగాల ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ పెన్షన్ చెల్లింపు ఆర్డర్ పత్రాలను ఆన్‌లైన్ ద్వారా అందజేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నామని. అన్ని జిల్లాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నేరుగా పెన్షనర్లతో మాట్లాడి డీడీవోల సమక్షంలోనే వారి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశామని, డిడిఒలు, పెన్షనర్ల సమన్వయంతో తక్షణ పరిష్కారం సాధ్యపడు తుందన్నారు. ఖజానా శాఖ డైరెక్టర్ ఎస్.మోహనరావు మాట్లాడుతూ పెన్షన్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు.

స్టీల్‌ప్లాంట్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో శుక్రవారం స్వల్ప అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్టీల్ మెల్టింగ్ షాప్ పరిధిలోని డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన టిఎల్‌సి వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్‌లో ఈ ఘటన జరిగింది. శుక్రవారం ఉదయం ప్లాంట్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో కార్మికులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే స్టీల్ ప్లాంట్ ఫైర్ సర్వీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదం చిన్నదేనని, , ఉత్పత్తి కార్యకలాపాలకు అంతరాయం కలగలేదని ప్లాంట్ యాజమాన్యం తెలిపింది. భద్రతా నిబంధనల ప్రకారం వెంటనే చర్యలు తీసుకుని ప్రమాదం పెరగకుండా నియంత్రించగలిగామని వెల్లడించారు. ప్రమాదానికి కారణాలపై అంతర్గత విచారణ చేపట్టామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అదనపు భద్రతా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరీ

ప్రజాశక్తి- సీతమ్మధార : రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం మరో క్రెడిట్ చోరీకి పాల్పడుతుందని వైసిపి ఐటి విభాగం విశాఖ అధ్యక్షులు మెరువ గణేష్ అసహనం వ్యక్తం చేశారు. జగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం 2022 నవంబర్‌లో నోటిఫికేషన్ ల్ జారీ చేసి 6100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ ప్రక్రియ ప్రారంభించి, 2023 జనవరిలో ప్రిలిమ్స్ నిర్వహించాం‌న్నారు. తర్వాత ఎన్నికలు, కోర్టు కేసులు వంటి కారణాలు ఆ ప్రక్రియ ఆగిపోతే, ఇటీవల దాన్ని కొనసాగించిన కూటమి ప్రభుత్వం 5757 మంది ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈనెల 16వన మంగళగిరిలో సీఎం చంద్రబాబు నియామక పత్రాలను అందజేశారన్నారు. ఈసందర్భంగా ఉద్యోగాలన్నీ తామే ఇచ్చినట్లుగా చంద్రబాబు ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పుడు ప్రకటనలు, ప్రచారాలతో కూటమి పాలకులు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని ఆక్షేపించారు. ఈ విషయాలన్నీ ప్రజలకు తెలుసన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లో బోధనాసుపత్రులు, వైద్య కళాశాలల్లో శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, యూనిఫామ్, చట్ట ప్రకారం సెలవులు ఇవ్వాలని ఏపి మెడికల్ కాంట్రాక్ట్, ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ,ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ప్రకాష్ కోరారు. శుక్రవారం నగరంలోని జెసిఎల్ రామారావును కలిసి వినతి పత్రం అందజేశారు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోన లక్ష్మణ, సంఘం నాయకులు ఆకుల భవానీ, లక్ష్మీ, వి అప్పలరాజు, ఈశ్వరరావు పాల్గొన్నారు

ద్రోణంరాజుకు ఘననివాళి

ప్రజాశక్తి-మధురవాడ : జివిఎంసి ఏడోవార్డు చంద్రంపాలెం కృష్ణా నగర్ కాలనీ ద్రోణంరాజు సత్యనారాయణ కళ్యాణ మండపం ఆవరణలో ద్రోణంరాజు విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. వైసిపినాయకుడు పిళ్లా కష్ణమూర్తి పాత్రుడు, జిల్లా నాయకులు పిళ్లా సూరిబాబు, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు వంకాయల మారుతి ప్రసాద్, మాజీ సర్పంచ్ కుడితి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ద్రోణంరాజు సత్యనారాయణ సేవలు కొనియాడారు. ఎండాడ క్వారీ అధ్యక్షులు పిళ్లా అప్పన్న, పోతిన పైడిరాజు, పీస రామారావు , పిళ్లా అప్పారావు, పోతిన కనకారావు, పిళ్లా సన్యాసిరావు, గుజ్జారి రాజు, పోతిన కృష్ణ, పోతిన సన్యాసిరావు, కె.బాబ్జి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నేతలు

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

ప్రజాశక్తి-తగరపువలస : ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రయివేటుకు కట్టబెట్టాలన్న కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సిపిఐ ఏరియా కార్యదర్శి కానూరి రాంబాబు అన్నారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పుతో పాటు చట్టాన్ని సంస్కరిస్తూ నిర్వీర్యం చేయాలన్న కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలన్నారు.. మాల అప్పలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా నేటికీ హామీలను నెరవేర్చ లేదన్నారు కార్యక్రమంలో .ఆదినారాయణ వీర్రాజు, మామిడి సన్యాసిరావు, ఎం. అప్పారావు పాల్గొన్నారు

మహిళల సాధికారిత లక్ష్యం

ప్రజాశక్తి -గాజువాక : మహిళల సాధికారతకు గంగవరంలో ఆదానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు గంగవరం పోర్టు ప్రతినిధి తెలిపారు. అదానీ గంగవరం పోర్టు, అదానీ ఫౌండేషన్ సహకారంతో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఏర్పాటు చేసిన సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతినిధి మాట్లాడుతూ, యువత, మహిళలకు పరిశ్రమ, సంబంధిత నైపుణ్యాలను పెంపొందించి జీవనోపాధి అవకాశాలను కల్పించడానికి ఇది సహాయ పడుతుందన్నారు. ఈ ప్రాంతంలో సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి, సాధికారత నైపుణ్య శిక్షణ కార్యక్రమాల నిర్వహణ ద్వారా స్థానిక సమాజంతో తమ బంధాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.

544 ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ/ సీతమ్మధార : ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా జివిఎంసి అన్ని జోన్లలో గురు, శుక్రవారాల్లో రెండు రోజులపాటు 544 ఆక్రమణలను తొలగించినట్లు జివిఎంసి సిపిఒ ఎ.ప్రభాకరరావు తెలిపారు. పిజిఆర్‌ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు ఆధారంగా జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు రోడ్లు, జంక్షన్ల వద్ద వాహనాల రాకపోకలకు అడ్డంకులు లేకుండా ఆక్రమణలు తొలగించినట్లు తెలిపారు. అన్ని జోన్లలో ఆక్రమణలన్నీ తొలగిపోయే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు.అక్కయ్యపాలెం, జగ్గర బ్రిడ్జి, దొండపర్తి పరిసర ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించినట్లు టిపిఒ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయా జోన్ల కమిషనర్లు, సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఆక్రమణలు తొలగిస్తున్న జివిఎంసి యంత్రాంగం

తల్లీ కూతుళ్ల అదృశ్యం

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి రెండో వార్డు జీరుపేటకు చెందిన పిలక. రాంబాయి, ఆమె కుమార్తె 19ఏళ్ల పిలక .వనిత ఈనెల 15 నుంచి కనిపించడం లేదని రాంబాయి భర్త పిలక శ్రీనివాసరావుభీమిలి పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పిలక రాంబాయితోపాటు ఇంటర్ చదువుతున్న ఆమె కుమార్తె వని ఈనెల15న సాయంత్రం 4 గంటలకు పని ఉందనిఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని శ్రీనివాసరావు ఫిర్యాదుల పేర్కొన్నాడు. తాను పని ముగించుకుని రాత్రి 11 గంటలకు వచ్చి చూడగా ఇంటికి తాళం వేసి ఉందన్నారు. ఇంటిలోనికి వెళ్లి చూడగా బల్లపై లెటరు ఉందని, దానిలో తాము ఇల్లు వదిలి వెళ్ళిపోతున్నామని, తమ కోసం వెతకవద్దని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయొద్దని పేర్కొన్నట్లు శ్రీనివాసరావు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, క్రైమ్ ఎస్ఐ ప్రసాదరావు దర్యాప్తు చేస్తున్నారు

చోరీ కేసులో నిందితునికి ఏడాది జైలు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : చోరీ కేసులో నిందితుడికి ఏడాది జైలుశిక్ష, రూ.మూడు వేలు జరిమానా విధిస్తూ శుక్రవారం చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం.ప్రదీప్ కుమార్ తీర్పుచెప్పారు. జరిమానా చెల్లించకుంటే మరో నెలరోజులు సాధారణ జైలు అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం, ఈ ఏడాది ఫిబ్రవరి 7న పాతడెయిరీ ఫారం వసంత విహారి అపార్ట్మెంట్‌కు చెందిన ఎరంకి వీరవెంకట సత్యరత్నం తన భర్తతో కలిసి విజయవాడలోని తమ కుమారుని ఇంటికి వెళ్ళింది. వారం రోజుల తరువాత తిరిగి ఇంటికి చేరుకుని పరిశీలించగా, అల్మారాలో ఉంచిన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు.దీనిపై అరిలోవ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ ఎ.హరికృష్ణ కేసునమోదు చేసి దర్యాప్తు అనంతరం మల్కాపురానికి చెందిన నిందితుడు మూనెల కృష్ణ అలియాస్ పొట్టి కృష్ణను అరెస్ట్ చేశారు దర్యాప్తు అనంతరం ఛార్జిషీట్ దాఖలు చేయగా, కేసును సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలపిల్లి ఆదినారాయణ వాదించి నేరాన్ని నిరూపించడంతో నిందితుడికి శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది.

కెరీర్ ఫెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక చిట్టివలస జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, యుపి పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన కెరీర్ ఫెస్ట్‌లో చిట్టివలస ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని కె. వెంకట గౌరీ దీపిక కెరీర్ మోడల్ కాంపిటీషన్‌లో ప్రథమస్థానంలో నిలిచింది. డ్రెస్ కాంపిటీషన్లో చిట్టివలస ఉన్నత పాఠశాల విద్యార్థిని మోక్ష శ్రీ ఆశ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పోస్టర్ కాంపిటీషన్లో పండిత నెహ్రూ పాఠశాల విద్యార్థి ప్రణయ్, కెజిబివి విద్యార్థి చిత్రలేఖన పోటీలో మౌనిక జిల్లాస్థాయికి ఎంపికయ్యారు.విజేతలను హెచ్‌ఎం టి.శివజ్యోతి ఆధ్వర్యం లో ఎంఇఒ ఎం.శివరాణి. ఎ. జయప్రద అభినందించారు. ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, శ్రీదేవి, సావిత్రి, రామ లక్ష్మి, ఉదయ్‌కుమార్, కిరణ్‌కుమార్, విజయ్ పాల్గొన్నారు.

ఎపిడిగా గంగాధర్

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి ఎనిమిదో జోన్ ఎపిడిగా గంగాధర్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు

చెరువులోని వ్యర్థాల తొలగింపు

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి రెండో వార్డులో సంగివలస చెరువు, పార్కులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు మద్యం బాటిళ్లను శుక్రవారం తొలగించారు. రెండో వార్డు అధ్యక్షులు నీలపు శంకర్‌రెడ్డి వార్డు పర్యటనలో భాగంగా చెరువు, పార్కు దుస్థితిని జెడిసి అయ్యప్ప నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి పారిశుధ్య కార్మికులను పంపించి చెరువు ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.జనసేన కార్యదర్శి నలమ్ .నాగేశ్వరరావు శేషు. పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

ప్రజాశక్తి తగరపువలస : ధ్యానంతో ఒత్తిడి నిర్వహణ, .మనస్సును అదుపులో ఉంచుకోవడం, అంతర్గత బలం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత సమకూరు తుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీవాణి అన్నారు. శుక్రవారం ప్రపంచ మెడిటేషన్ దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యాన సంస్థ టీచర్స్ ఎంఎస్. గంగాధర్, బి.పూనం పాల్గొని మాస్టర్ క్లాస్ ఇన్ మెడిటేషన్ ఫర్ మెంటల్ వెల్నెస్ అవగాహన కల్పించారు. కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం - మరో ఇద్దరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- వేపగుంట : గోశాల సమీపంలోని పద్మావతి నగర్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలవ్వగా, మరో ఇద్దరు తీవ్రగాయాల పాలయ్యారు. బాధితులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో స్థానికంగా విషాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలివి. గోశాల సమీపంలో నివాసం ఉంటున్న కాంతారావు, సంధ్య, రాజేశ్వరి గోశాల నుండి వేపగుంటవైపు బైక్‌పై వెళ్తుండగా, వేపగుంట నుండి గోశాల వైపునకు ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయే క్రమంలో వేరే కారు కూడా అడ్డు రావడంతో దాన్ని తప్పించబోయి సడన్‌గా బ్రేక్ వేయడంతో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టారు. ప్రమాదస్థలిలోనే తీవ్రగాయాలతో కాంతారావు దుర్మరణం చెందగా, తీవ్రగాయాలైన సంధ్య, రాజేశ్వరిలను ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. వారి ఆరోగ్యపరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

భార్యను మోసం చేసిన భర్త అరెస్టు

ప్రజాశక్తి-పాయకరావుపేట : పెద్దలు సమక్షంలో వివాహం చేసుకొని భార్య ఉండగానే వేరొక అమ్మాయితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న భర్తను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక ఎస్సై పురుషోత్తం కథనం ప్రకారం... మండలంలోని నామవరం గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని కాకినాడ జిల్లా రౌతలపూడి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రెండేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. ఏడాది పాటు సంసారం సాఫీగా సాగింది.

అనంతరం సుమారు ఏడాది క్రితం భార్యకు తెలియకుండా ప్రేమించిన అమ్మాయితో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో పాటు భార్యను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. దీనిపై బాధితురాలైన భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు స్థానిక స్టేషన్ హౌస్ అధికారి జి.అప్పన్న ఆదేశాలతో స్థానిక ఎస్సై పురుషోత్తం కేసు నమోదు చేశారు. హిందూ వివాహ చట్టం ఉల్లంఘన నేరం, వివాహేతర సంబంధంపై కేసు నమోదు చేసి నిందితుడ్ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

భార్య హంతకునికి జీవిత ఖైదు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : స్వల్ప ఘర్షణలో కట్టుకున్న భార్యను అతి కిరాతకంగా చంపిన నిందితునికి జీవిత ఖైదు విధిస్తూ నగరంలోని మహిళా కోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు తీర్పునిచ్చారు. జైలు శిక్షతోపాటు రూ.20వేలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో స్పష్టం చేశారు.

జిల్లా కోర్టు ఇంచార్జ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిఎస్ నాయుడు అందించిన .వివరాలివి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం సమ్మగుల పంచాయతీ తెప్ప గరువు ప్రాంతానికి చెందిన నిందితుడు మధురం ఫోను సాగిన బాబూరావుతో15 ఏళ్ల క్రితంసాగిన కరణమ్మ తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు. 2017 ఏప్రిల్ 4న ఉదయం బాబురావు భార్య చిన్న కుమార్తెతో అడవిలోకి కట్టెలు కొట్టడానికి వెళ్లారు. తిరిగొచ్చాక భార్యను డబ్బులు అడగ్గా, మద్యం తాగేస్తాడని భావించి డబ్బులు ఇవ్వడానికి నిరాకరించింది.

దీంతో కోపోద్రిక్తుడైన బాబురావు తన వద్ద ఉన్న కత్తితో భార్యను ఎడమవైపు మెడపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణం వదిలింది. మృతురాలి సోదరుడు చిట్టిబాబు ఫిర్యాదు మేరకు ఎ.అన్నవరం పోలీసులు నిందితులపై కేసు నమోదు చేశారు. అప్పటి సిఐలు వై గోవిందరావు, చంద్రశేఖం రావులు కేసు దర్యాప్తు చేసి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు గొల్లలపాలెంలో శుక్రవారం ప్రమాదవశాత్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో ఉప్పాడ నూకాలమ్మకు చెందిన పూరిల్లు దగ్ధమైంది. అందిన సమాచారం మేరకు చిట్టి వలస అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్ళి మంటలను అదుపు చేసారు

ఔషధ పరిశోధన, ఉత్పత్తిలో భారత్ కీలకం

- శాంత బయోటెక్ వ్యవస్థాపకుడు డాక్టర్ వరప్రసాదరెడ్డి
- గీతంలో 13వ 'లాసా' అంతర్జాతీయ సమావేశాలు

ప్రజాశక్తి -మధురవాడ : ఔషధ పరిశోధన, ఉత్పత్తిలో అంతర్జాతీయంగా భారత్ కీలకపాత్ర పోషిస్తోందని శాంత బయోటెక్ వ్యవస్థాపకుడు డాక్టర్ వరప్రసాదరెడ్డి అన్నారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా లేబొరేటరీ యానిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) 13వ అంతర్జాతీయ సమావేశాలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఔషధాలు మానవాళికి అందాలంటేనైతిక విలువలు, ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ఔషధ పరిశోధనలు జరగాలన్నారు.. ఔషధ ప్రయోగాలకు జంతువులకు ప్రత్యామ్నాయ పరిజ్ఞానంపై పరిశోధకులు దృష్టిసారించాలని సూచించారు. గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ వీరేంద్రసింగ్ చౌహన్ మాట్లాడుతూ మానవాళికి మేలు చేసే ఔషధాలు అందాలంటే ప్రభుత్వాలతో పాటు పరిశ్రమల సహకారం అవసరమన్నారు. దీర్ఘకాలం పట్టే ఔషధ అధ్యయనాలకు ప్రారంభంలో జంతువులపై ప్రయోగాలు కీలకమన్నారు.

లాసా జాతీయ అధ్యక్షుడు, సిఎస్ఐఆర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయపాల్‌సింగ్ మాట్లాడుతూ ఔషధ పరిశోధనలలో భాగంగా శాస్త్రవేత్తలు జంతువులపై జరిపే పరిశోధనలకు దేశంలో లేబొరేటరీ ఎనిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) క్రియాశీల పాత్రపోషిస్తోందన్నారు. దేశంలో దాదాపు 1300 మంది శాస్త్రవేత్తలు . ప్రస్తుతం లాసాలో జీవిత సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఏటా దేశవ్యాప్తంగా లాసా వార్షిక సదస్సులను, సమావేశాలను నిర్వహిస్తూ యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహిస్తున్నా మన్నారు. లాసా



సమావేశాల సావనీర్ ఆవిష్కరిస్తున్న అతిథులు

ఉపాధ్యక్షుడు డాక్టర్ జె.మహేష్‌కుమార్ మాట్లాడుతూ జంతువులపై స్వదేశీ పరిజ్ఞానంతో పరిశోధనలు జరపడానికి లాసా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. సమావేశాల కమిటి చైర్మన్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ సమావేశాలలో ప్రయోగాత్మక లాబొరేటరీ ఎనిమల్ సైన్స్‌లో తాజా, ఆధునిక ఆవిష్కరణలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, కార్యదర్శి డాక్టర్ ఆర్‌కె.శక్తి దేవన్, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి.సుహాసిన్, కన్వీనర్లు డాక్టర్ నేమాని హరిశంకర్, డాక్టర్ నితిన్ యాదవ్ సమక్షంలో అంతర్జాతీయ సమావేశాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. సమావేశాలలో తమిళనాడు వెటర్నరీ పాథాలజిస్ట్ ప్రొఫెసర్ సి.బాలచంద్రన్‌కు లాసా జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందజేశారు ఉత్తమ పరిశోధకులుగా డాక్టర్ ముత్తుకుమార్, డాక్టర్ మహేష్ సహారీలకు అవార్డులను అందజేశారు.

తాగునీటి సౌకర్యం కల్పన



కుళాయిలు ప్రారంభిస్తున్న దివీస్ ప్రతినిధులు

ప్రజాశక్తి-తగరపువలస: భీమిలి మండలం చిప్పాడ దివిస్ లేబరేటరీ సౌజన్యంతో అన్నవరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో తాగునీటి సౌకర్యం కల్పించారు. నీటి సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దివీస్ యాజమాన్యం దృష్టికి తేగా రూ.30వేలు సిఎస్ఆర్ నిధులతో సింథటిక్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి, కొత్తపైపులైన్‌తో మంచినీటి కుళాయి సౌకర్యాలు కల్పించారు. దివీస్ ప్రతినిధులు ఎ.శ్రీనివాస్, కె. నరసింహ ఆధ్వర్యంలో వీటిని వినియోగంలోకి తేగా, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి దివీస్ ల్యాబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలల్లో ఆర్‌ఒ ప్లాంట్లు ఏర్పాటు



ఆర్‌ఒ ప్లాంటు ప్రారంభించి నీరందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ హైస్కూల్, బొడ్డపాలెం మండల్ పరిషత్ ప్రైమరీ పాఠశాలల్లో టచ్ స్టోన్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నీటి శుద్ధి ప్లాంట్లను ప్రారంభించారు. ఈ ప్లాంట్ల ద్వారా విద్యార్థులకు స్వఛమైన త్రాగునీరు అందుబాటులోకి రానుందని నిర్వాహకులు తెలిపారు. టచ్ స్టోన్ చారిటీస్ గడచిన మూడేళ్లలో మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో విద్యార్థులకు ఉదయం అల్పాహారం పంపిణీ చేస్తున్నారు. ఇపుడు విద్యార్థుల ఆరోగ్యానికి స్వచ్ఛమైన తాగునీరు అందించడంతోపాటు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. టచ్ స్టోన్ చారిటీస్ సేవా కార్యక్రమాలకు అమెరికన్ యువ విద్యార్థులు రోహన్‌రెడ్డి, ఛాయారెడ్డి, అహనా అరోరా,ఎలినా అరోరా, డైవెన్ అరోరా, మాయ ఫాజాల్, క్యామిల్లె ఫాజాల్, జోనాథన్ ఫర్కన్స్ సహకరించారు. ఉన్నతపాఠశాల హెచ్‌ఎం డి. రమేష్‌కుమార్, బొడ్డపాలెం హెచ్‌ఎం శ్రీనివాసరావు ఛారిటీస్ సేవలను ప్రశంసించారు.

వృద్ధ దంపతులకు నిత్యావసరాలు



బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న గంగరాజు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి11వ వార్డు పార్వతీనగర్‌లో జీవనం దుర్భరంగా ఉన్న తమ్మ నాగిరెడ్డి వృద్ధ దంపతులకు 11వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఓం సాయిరాం కేటరింగ్ అధినేత, వి. జ్యువెలరీ మార్ట్ పార్టనర్ కాకి గంగరాజు అండగా నిలిచారు. వృద్ధదంపతుల దుస్థితిని చూసిన కాకి గంగరాజు తన సొంత నిధులతో 50 కేజీల బియ్యం, నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశారు. పంపిణీలో వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు, స్థానిక నాయకురాలు మజ్జి లక్ష్మి, కనకల గురునాథ్, సింహాద్రి శేఖర్, రంగాల మంగరాజు, కొల్లి ఎర్రాజీరావు పాల్గొన్నారు,

బాలలతో పని చేయిస్తే కఠిన చర్యలు



తనిఖీలు చేస్తున్న కార్మికశాఖ ఉద్యోగులు

ప్రజాశక్తి-వేపగుంట : 18ఏళ్లలోపు బాలబాలికలతో పనిచేయిస్తే చట్టపరంగా తీవ్రమైన నేరమని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పదని హెచ్చరించారు. శుక్రవారం జివిఎంసి 94వ వార్డు పరిధిలో, బాల కార్మికుల గుర్తింపు కోసం అసిస్టెంట్ లేబర్ ఇన్స్పెక్టర్ పిఎస్ఎస్‌విపి. ప్రసాద్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. పలు మెకానిక్ షెడ్లు, వాటర్ సర్వీసింగ్ సెంటర్లు, దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ ఇన్స్పెక్టర్ పిఎస్ఎస్‌విపి. ప్రసాద్ మాట్లాడుతూ బాల కార్మిక నిషేధం చట్టం ప్రకారం మైనర్లతో పనిచేయించరాదని అవగాహన కల్పించారు.

వినియోగదారుల హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తెలుగు, ఇంగ్లీషు భాష ల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వ్యాస రచన పోటీల్లో సంతపేట అంబేద్కర్ ఉన్నత పాఠశాల విద్యార్థినికొప్పల తే జశ్వరి ప్రధమ స్థానం, పిఎన్‌ఎం హైస్కూల్ విద్యార్థి టి వేదశ్రీ, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు వి చరణ్ తేజ, జి శరణ్య ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు.వక్తృత్వ పోటీల్లో సి హెచ్. సాయి తరణి, సి హెచ్ జ్యోతిక, వై భవ్య శ్రీ, డి గిరిజ శ్రీ గెలుపొందారని తెలిపారు. వీరంతా శనివారం విశాఖ, పాత పోస్టాఫీస్ క్వీన్ మేరీఉన్నత పాఠశాలలో జరుగు జిల్లా స్థాయి



విజేతలను అభినందిస్తున్న ఎంఇఒ, హెచ్‌ఎం

పోటీలకు అర్హత పొందారని ఎంఇఒ ఎం శివ రాణి తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

ఉచిత దంత వైద్య శిబిరం



దంతపరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి- పద్మనాభం: మండలంలోని తునివలస గ్రామపంచాయతీ నరసాపురం గ్రామ రామాలయం వద్ద అనిల్ నీరుకొండ దంత వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. నిపుణులైన దంత వైద్యులు పాల్గొని ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతోపాటు దంతసంరక్షణకు సూచనలు చేశారు.. ఇందులో భాగంగా దంతాలు శుభ్రం చేయడం, పళ్లకు సిమెంట్ పెట్టడం (ఫిల్లింగ్), రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్ వంటి సేవలు ఉచితంగా నిర్వహించారు. ఫిక్సడ్ దంతాలను అమర్చం అవసరమైతే తక్కువ ఖర్చులో చేస్తామన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

9 నుంచి ప్రేరణ క్రికెట్ లీగ్

ప్రజాశక్తి -మధురవాడ : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రేరణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చేనెల 9 నుంచి మూడు రోజులపాటు భీమిలిలో జిల్లాస్థాయి ప్రేరణ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ మజ్జి రమణ తెలిపారు.శుక్రవారం సాగర్‌నగర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ క్రికెట్ లీగ్ వివరాలను వెల్లడించారు. ఆసక్తిగల క్రీడా జట్లు జనవరి ఒకటో తేదీలోగా WWW.preranaerners.comలో లేదా 8309949252 నెంబర్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 13ఏళ్లు దాటిన విశాఖ జిల్లాకు చెందిన క్రీడాజట్లు మాత్రమే లీగ్ టోర్నీలో పాల్గొనేందుకు అర్హులన్నారు విజేతలకు రూ.1.50లక్షలు, రన్నరప్‌కు రూ.1లక్ష నగదు బహుమతి అందజేస్తామన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్

ప్రజాశక్తి- సీతమ్మధార : ఎపిఇపిడిసిఎల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పవర్ ఎంప్లాయిస్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సంస్థ చైర్మన్. మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ కేక్ కట్ చేసి, ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యేసు క్రీస్తు అందించిన ప్రేమ, శాంతి, సేవ సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు క్రిస్మస్ గీతాలను ఆలపించి సందడి చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, ఎస్.హరిబాబు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. వి. రామకృష్ణ ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎస్.రాజాబాబు, వి.విజయలలిత, డి.సుమన్ కల్యాణి, బి..అశోక్ కుమార్, ఎల్.మహేంద్రనాథ్, ఎల్.దైవప్రసాద్, పి.వెంకటేశ్వరరావు, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తిరుప్పావై పారాయణ

ప్రజాశక్తి- వేపగుంట : సింహగిరిపై కొలువైన వరాహ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నాలుగోరోజు సోమవారం ఆలయ ఇఒ ఎన్ సుజాత ఆదేశాల మేరకు ఆలయంలో విశేష పూజలు, తిరుప్పావై పారాయణ నిర్వహించారు. ధనుర్మాస వ్రతంలో భాగంగా ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టిపి రాజగోపాల్, వేద పండితులు, అర్చక బందం గోదాదేవి రచించిన తిరుప్పావైలోని తిరుప్పావై సేవ 'ఆళిమళైక్కణ్ణా ఒన్రు నీకై కరవెల్' గీతాన్ని స్వామికి నివేదించారు అనంతరం ఆలయ పర్యవేక్షణాధికారి కంచి మూర్తి పర్యవేక్షణలో అమ్మవారికి బేడా తిరువీధి ఉత్సాహం వైభవంగా జరిపించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

23న మధ్యాహ్నం తర్వాతే వెంకన్న దర్శనం

ప్రజాశక్తి - మధురవాడ : రుషికొండలోని మహాలక్ష్మి గోదాదేవి సహిత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఎఇఒ జగన్మోహనాచార్యులు తెలిపారు. ఆ రోజున మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే దర్శనం ఉంటుందని భక్తులు గమనించాలని కోరారు.

వర్తక సంఘం వినతిపై టిటిడి స్పందన

ప్రజాశక్తి తగరపువలస : స్థానిక వెంకటేశ్వర మెట్టపై ఉన్న వెంకన్న ఆలయానికి ఘాట్‌రోడ్డు, అక్కడ కల్యాణమండపం నిర్మించాలన్న వర్తక సంఘం వినతిపై టిటిడి స్పందించింది. ఈ మేరకు టిటిడి చైర్మన్‌ను వర్తక సంఘం అధ్యక్షుడు దుర్గా మురళి లేఖరాయగా,దానికి స్పందిస్తూ టిటిడికి చెందిన చల్ల సత్యనారాయణ శుక్రవారం పరిశీలనకు వచ్చారు. ఆలయానికి భూకేటాయింపు పత్రాలు ఉంటే ప్రతిపాదనను టిటిడిబోర్డుకు పంపిస్తామని, ఇంజనీరింగ్ విభాగం అంచనా ప్రతిపాదనలు రూపొందిస్తుందన్నారు.

ఎస్ఐగా హరీష్

ప్రజాశక్తి-ఆనందపురం : స్థానిక పోలీస్‌స్టేషన్ శాంతి భద్రతల విభాగం ఎస్ఐగా ములగాడ హరీష్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇదే ఆనందపురం పోలీస్‌స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన హరీష్‌ను రెగ్యులర్ ఎస్ఐగా నియమిస్తూ సిపి శంఖబ్రత బాగ్చి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా హరీష్ స్వస్థలం విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం, కోటారుబిల్లి గ్రామం. గతంలో 2020 నుంచి 2024 వరకు నాలుగేళ్లపాటు ఫైర్ కానిస్టేబుల్‌గా సేవలు అందించారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్యపై అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి

విశాఖ, అనకాపల్లిలో నిరసనలు



విశాఖ కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.సుందరయ్య అక్రమ సస్పెన్షన్ రద్దు చేసి వెంటనే ఆయనను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఎపి పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ (ఎపిపిడి) స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముందుగా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పిఎస్ నారాయణ, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కోశాధికారి ఎంసిహెచ్ అప్పడు, రాష్ట్ర కార్యదర్శి ఎ.సీతామహాలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ ఎపిఎస్ ఆర్టీసి ఏలూరు డిపోకు చెందిన పెట్రోల్ బంకు అవుట్ లెట్ నందు జరిగిన అవినీతి కుంభకోణంలో అసలు దోషులను గుర్తించడానికి జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరపాలని, అవినీతితో సంబంధంలేని ఉద్యోగులపై విధించిన అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిపోలో రూ.83 లక్షలు మేర దుర్వినియోగం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యులను చేస్తూ నలుగురు దిగువ స్థాయి ఉద్యోగులను ఆర్టీసీ అధికారులు ఏకపక్షంగా సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. ఆర్టీసీలో అవినీతి జరిగితే డబ్బులు కడితే సస్పెండ్ చేయమని, కట్టకపోతే సస్పెండ్ చేస్తామని బెదిరింపులు చేస్తూ కొంత మంది అధికారులు, క్లరికల్ సిబ్బంది డబ్బులు కడితే వారికి ఈ కేసు నుండి తప్పించి సంబంధం లేని తమ అసోసియేషన్ నాయకులను అక్రమంగా సస్పెండ్ చేశారని తెలిపారు. దోషులు ఎవరో నిజాలు నిగ్గు తేల్చేలా పోలీసులతో దర్యాప్తు జరిపించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. విధులతో సంబంధం లేని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిని సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని అవినీతితో సంబంధంలేని తమ ఫెడరేషన్ అధ్యక్షునిపై ఉన్న అక్రమ సస్పెన్షన్ రద్దు చేసి కార్మిక అశాంతిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి : అవినీతితో సంబంధంలేని ఉద్యోగులపై విధించిన అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలను కోరుతూ శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ఎస్ డబ్ల్యూఎఫ్ అనకాపల్లి శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి పివిన్వి పరమేశ్వర రావు, జెవివి కన్వీనర్ బి ఉమామహేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ కె తేలయ్య బాబు మాట్లాడుతూ ఈ అవినీతితో సంబంధంలేని ఎస్డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య పై అక్రమ సస్పెన్షన్ తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రమణ, అధ్యక్షులు బి అప్పారావు, కోశాధికారి త్రిమూర్తులు, సాగర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అనకాపల్లిలో నిరసన తెలుపుతున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎంపిపి రాజాన శేషు

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-యలమంచిలి : ఈ నెల 21న జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని అంతా సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని ఎంపిపి రాజాన శేషు పిలుపునిచ్చారు. రేగుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం హాస్పిటల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కూటమి నాయకుల సహకారం తీసుకుంటూ కార్యక్రమాన్ని నూరుశాతం విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు గుంతలు పూడ్చివేతపై సంతృప్తి

స్థానిక మైహోం సిమ్మెంట్ ఫ్యాక్టరీ నిధులతో చేపట్టిన పులపర్తి - ఏటికొప్పాక రోడ్డు గుంతల పూడ్చివేత కార్యక్రమాన్ని స్థానిక బయ్యవరం, పేట, కొప్పాక నాయకులతో కలిసి ఎంపిపి రాజాన శేషు శుక్రవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

బడి బస్సు ఏర్పాటు చేయడంపై హర్షం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలంలోని మామిడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చే విద్యార్థుల కోసం స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చొరవతో బస్సు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పేరెంట్స్ కమిటీ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల వద్ద థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ ప్లకార్డులతో ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 15న ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా దర్బార్‌లో గ్రామ సర్పంచు పూడి పరదేశి నాయుడు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మాకవరపు పరమేశ్వరి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ పాల్గొన్నారు.

ముగిసిన విజన్-2 శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-సబ్బవరం : స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి పెంపుదలకు ఆర్థిక, ఆర్థికకేతర అంశాలపై డిఆర్డిఏ ద్వారా ఈనెల 16 నుండి నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ డిపిఎం పి వెంకటరమణ మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులకు చట్టాలపై, నాయకత్వంపై ప్రభుత్వం విజన్ -2 శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి, గొలుగొండ, అచ్యుతాపురం, రాంబిల్లి, పరవాడ, చోడవరం, సబ్బవరం మండలాల ఏపిఎంలు, సీసీలు, వెలుగు ఏపీఎం సిహెచ్ శ్రీనివాస్, శ్రీకాంత్, మండలానికి చెందిన 58 గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సిఐటియు అఖిల భారత మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్‌ను యలమంచిలి మండలం రేగుపాలెం గ్రామంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ ఈనెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగు ఈ మహాసభకు దేశంలో అన్ని రాష్ట్రాల నుండి 2000 మంది ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు. జనవరి 4న లక్ష మంది కార్మికులతో భారీ బహిరంగ సభ జరగనుందని, కార్మికులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆయాల సంఘం జిల్లా అధ్యక్షురాలు పి.జానకి, పి.మణి, మేడిశెట్టి బాల పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శంకరరావు, కార్మికలు

జివిఎంసి 84వ వార్డులో మేయర్ పీలా పర్యటన

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు శుక్రవారం 84వ వార్డులో పర్యటించారు. కార్పొరేటర్ చినతల్లి అభ్యర్థన మేరకు బైపాస్ జంక్షన్, ఇరిగేషన్ ఛానల్, చేపల బజార్, మల్ల బ్రదర్స్ వద్ద కల్వర్టు ప్రాంతాలను సందర్శించారు. చేపల బజారులో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. తక్షణమే మేయర్ ఆధునికీకరణ కోటి రూపాయలు నిధులు మంజూరు చేస్తూ వెంటనే పనులను చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. మల్ల బ్రదర్స్ వద్ద కోట్ని వీధి నుండి ప్రవహించే మురుగు కాలువ వల్ల దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజల ఫిర్యాదులపై కల్వర్టు నిర్మాణానికి మేయర్ రూ.20 లక్షలతో మంజూరు చేశారు. కార్యక్రమంలో టిడిపి వార్డు ఇన్‌చార్జి నీలబాబు, నీలిమ భాస్కరరావు, జోనల్ కమిషనర్ చక్రవర్తి సాలాపు మోహన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



వార్డును పరిశీలిస్తున్న మేయర్ పీలా

ఎపి ఎన్జీవోస్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కె.కోటపాడు తాలూకా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి కె.సత్యనారాయణ ఎన్నికల ప్రక్రియను నిర్వహించి ఫలితాలను ప్రకటించారు. అధ్యక్షుడిగా జికె.పుష్పరాజ్, అసోసియేట్ అధ్యక్షురాలిగా బి.అనంత ఉమాదేవి, కార్యదర్శిగా టి.శ్రీను, ఉపాధ్యక్షులుగా పి.రవికుమార్, కె.విజయలక్ష్మి, జె.త్రిమూర్తులుతో పాటు సంయుక్త కార్యదర్శులు, ట్రెజరర్, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సత్కరించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన (ఇంగ్లీష్)లో ఎం.అలమండ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన పి.దీప్తి రాణి, (తెలుగు)లో తెనుగుపూడి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎస్.గాయత్రి ప్రథమ స్థానాల్లో నిలిచారు. వక్తృత్వంలో (ఇంగ్లీష్) కేజీబీవీ విద్యార్థిని పి.వాషవి, (తెలుగు)లో కాశీపురం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన చి.లక్ష్మీ ఆనంది విజయం సాధించారు. వీరంతా జిల్లా స్థాయి ఎంపికైనట్లు ఎంఈఓ-1 సిహెచ్.ఉమా, ఎంఈఓ-2 ఉషారాణి తెలిపారు.



పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసిన దృశ్యం

నిబద్ధత, నిజాయితీతో ప్రయత్నం చేయాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : విద్యార్థులు నిబద్ధత, నిజాయితీతో ప్రయత్నం చేస్తే మహోన్నతులవుతారని విశ్రాంత వీసీ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. స్థానిక అయ్యన్న స్కూల్‌లో విద్యార్థులకు 10వారాలుగా నిర్వహిస్తున్న జీవన నైపుణ్యాలు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. అయ్యన్న సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఆదిశంకరాచార్యులు, వివేకానందుడు, గణితశాస్త్ర పితామహుడు రామానుజన్ లాంటి మహానుభావులు మనకు ఆదర్శనీయమని చెప్పారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు బసు పోతనను ఘనంగా సత్కరించారు. టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరిల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ లెక్కల గణేష్, అయ్యన్న విద్యా సంస్థల మహిళా డైరెక్టర్ నూర్జహన్, ప్రిన్సిపాల్ సుమతి పాల్గొన్నారు.

సహకార సంఘం సభ్య రైతులకు అవగాహన

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని తోటాడ గ్రామంలోని బహుళ ప్రయోజన సేవా కేంద్రం (ఎంపిఎఫ్‌సి) గోదాములో నాగులపల్లి సహకార సంఘ సభ్యులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. సహకార సంఘ అధ్యక్షులు ఎల్లపు వెంకట భాస్కరరావు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం, బెల్లం, మొక్కజొన్న, రాగులు, కూరగాయలు తదితర వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు ఈ గోదాము నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం పాలకవర్గాన్ని సాలువులతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పర్సన్స్ సుందరపు శ్రీనివాసరావు, పంతం సత్య పార్వతి జగదీష్, సీఈవో మల్ల స్వామి చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ కోయిలాడ వెంకట్, ఎంపీటీసీలు వీరి నాయుడు, వెంకటలక్ష్మి, సర్పంచులు దొడ్డి కోటేశ్వరరావు, భీశెట్టి గంగ అప్పలనాయుడు, ఆళ్ల మహేశ్వరరావు, బుద్ధ రమేష్, బాలాజీ, జెకె నాయుడు పాల్గొన్నారు.

పిఎసిఎస్‌ను సందర్శించిన ఆప్కాబ్ అధికారులు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది పిఎసిఎస్‌ను ఆప్కాబ్ అధికారులు శుక్రవారం సందర్శించారు. డీపీడీఎం శ్రీవిద్య, నోడల్ ఆఫీసర్ రామకృష్ణ, ఆప్కాబ్ స్టాఫ్ మోహన్‌కృష్ణ, సాయి తదితరులు పిఎసిఎస్ చైర్మన్ దొండా నరేష్‌తో భేటీ అయ్యారు. ఆప్కాబ్ ద్వారా రైతులకు రుణాలు అందిస్తామని డీపీడీఎం తెలిపారు. శిథిల స్థితిలో ఉన్న పిఏసి-ఎస్ పూర్వపు కార్యాలయం స్థలంలో కళ్యాణ మండపం నిర్మించాలని, సొసైటీ ఆధ్వర్యంలో గ్యాస్ గొడౌన్ ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ దొండా సాయి, సీఈవో ఎం.శాంతి, టిడిపి నేత సయ్యపురెడ్డి మాధవరావు పాల్గొన్నారు.

లా వర్సిటీని సందర్శించిన ఆడమ్ హాల్

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీని హైదరాబాద్‌లోని యుఎస్ కౌన్సిల్ సిటిజన్ సర్వీసెస్ చీఫ్ ఆడమ్ హాల్ శుక్రవారం సందర్శించారు. డిఎస్ఎన్ఎల్‌యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. సూర్య ప్రకాశరావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆడమ్ హాల్ భారతదేశంలోని న్యాయ విద్యాలయాలు, అమెరికన్ విద్యాలయాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న అకాడమిక్, విద్యార్థులకు కల్పించిన వివిధ సౌకర్యాలను, గ్రంథలయాలన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.



లా వర్సిటీలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆడమ్ హాల్, విసి తదితరులు



నిరసన తెలుపుతున్న ఎల్ఐసి ఉద్యోగులు

ఎఫ్‌డిఐ పెంపుపై ఎల్ఐసి ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-చోడవరం : కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌డిఐ పెంపును నిరసిస్తూ ఎల్ఐసి ఉద్యోగులు శుక్రవారం చోడవరం బ్రాంచ్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. బీమా రంగంలో వంద శాతం విదేశీ పెట్టుబడును పెంచడం దుర్మార్గమన్నారు. దీనివలన దేశీయంగా ఎంతో నష్టం జరుగుతుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ చర్యను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి శ్రీలత, భూపతి అప్పారావు, ఉద్యోగులు ఎల్ఐసి ఏజెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కలకు రేబిస్ టీకాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : జివిఎంసి అనకాపల్లి టౌన్, గాంధీనగరం పరిధిలో వీధి కుక్కలకు జీవీఎంసీ సిబ్బంది సహాయంతో పశు వైద్యులు శుక్రవారం రేబిస్ టీకాలు వేశారు. అలాగే సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేశారు. సుమారు 50 వీధి కుక్కలకు రాబిస్ టీకాలు వేయడంతో 12 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం జీవీఎంసి వాన్ లో తీసుకుని వెళ్లడం జరిగిందని పశు వైద్యశాఖ అనకాపల్లి ఏడీ సౌజన్య తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సీతానగరం, రామారావు, జీవీఎంసీ, పశు వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో సంబరాలు

ప్రజాశక్తి-పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ చేసిన యువ గళం పాదయాత్రకు రెండేళ్ల పూర్తయిన సందర్భంగా శుక్రవారం టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్, టౌన్ అధ్యక్షులు యాళ్ల వరహాలబాబు, నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, తోట నగేష్, పల్లా విలియం కేరి, పెద్దిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, మజ్జురి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-యస్.రాయవరం : మండలంలోని రేవుపోలవరం గ్రామంలో దుంగా శంకర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.42 వేలు చెక్కును టిడిపి నాయకులు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు కోడా లోవరాజు, టిడిపి నాయకులు వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, కొవిరి బంగారి, బత్తిన జగ్గారావు, గంపల అప్పన్న, ఏరిపల్లి రమణబాబు, వాసుపల్లి అడివిరాజు, ఎరిపల్లి చిట్టిబాబు, దుంగా అప్పలరాజు, మామిడి అప్పలరాజు, దుంగా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులపై లాఠీఛార్జి సరికాదు

ప్రజాశక్తి-అనకాపల్లి : నెల్లూరు జిల్లాలో తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళనకు దిగిన నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులపై పోలీసులు లాఠీఛార్జి చేయడంపై జీవీఎంసీ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధి గవరపాలెం వాటర్ ట్యాంకు, టౌన్ గర్ల్స్ హైస్కూల్ సమీపంలో మస్టర్లు పాయింట్ల వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ నెల్లూరులో మున్సిపల్ కార్మికులను రోడ్డుపై ఈడ్చుకుంటూ తీసుకెళ్లి బలవంతంగా అరెస్టు చేశారని, మహిళా కార్మికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని తెలిపారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మాల రాము, అజయ్, పోలా రావు, సంతోష్, ఏసు, అమ్మాజి, శ్రీను పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న జివిఎంసి కార్మికులు

ముఖ్యమంత్రి గారూ.. ఈ సమస్యలు పరిష్కరించరూ..

ప్రజాశక్తి-కశింకోట : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాళ్ళపాలెంలో పర్యటన నేపథ్యంలో ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. తాళ్లపాలెం మేజర్ పంచాయతీ జంక్షన్‌లో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు ఎండ, వర్షాల వల్ల అవస్థలు పడుతున్నారు. తాళ్లపాలెంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తామన్న హామీ నీటమూటలుగా మిగిలి పోయింది. బంగారయ్యపేట దేవాంగులు శ్మశాన వాటికకు స్థలం లేక గెడ్డలో అంత్యక్రియలు జరుపుకోవాల్సిన దుస్థితి నెలకొంది. రజకులు దోబీఘాట్లు పునర్నిర్మించాలని కోరుతున్నారు. గ్రామంలో సుమారు 50 కల్లుగీత కార్మికులు కోసం 560 జిఓ ప్రకారం ప్రభుత్వం భూమి 5 ఎకరాలు తాటి, ఈత చెట్లు పెంచుకొనేందుకు కేటాయించాలని కోరుతున్నారు. బంగారయ్యపేట గొల్లపేటలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. తాళ్లపాలెం సంత శివాలయం వద్ద హుదూద్ తుపాన్‌లో ముంపునకు గురైన వారికి నాటి టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు రోడ్డు లేక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. మామిడి వాక గెడ్డ (గంగాదేవి ఆలయం నుండి) పోలవరం కాలువ వరకు ఎడమ గట్టు బలంగా వేయాలని కోరుతున్నారు. కాపు సామాజిక భవనం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని తాళ్లపాలెం, బంగారయ్యపేట ప్రజలు కోరుతున్నారు. పై సమస్యలను ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరుతున్నారు.

చంద్రబాబు పర్యటనతో రోడ్డు మరమ్మతులు

ప్రజాశక్తి-కశింకోట : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం తాళ్లపాలెం పర్యటన నేపథ్యంలో రోడ్ల మరమ్మతులు చేపట్టారు. తాళ్లపాలెం జంక్షన్‌లోనూ, నర్సీపట్నం రోడ్డులో మరో రెండు చోట్ల పెద్ద పెద్ద గోతులు ఉండడంతో వాటిని పూడ్చి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టారు. ఈ గోతులు పూడ్చాలని అనేక సార్లు గ్రామస్తులు అధికారులకు మొరపెట్టుకున్నా తూతూ మంత్రంగా మరమ్మతులు చేసి చేతులు దులుపుకొనేవారు. అయితే ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో గురువారం రాత్రి సమంతోనే గోతులు రోడ్డును తారు రోడ్డుగా మార్చారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి పర్యటనతో రోడ్డుకు మోక్షం కలిగిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తాళ్లపాలెం జంక్షన్‌లో రోడ్డు మరమ్మతులు చేసిన దృశ్యం

కార్మికుల సమస్యలపై సిఎం ప్రకటన చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనకాపల్లి పర్యటనకు వస్తున్న సందర్భంగా జిల్లాలో ఉన్న కార్మికుల సమస్యలపై ప్రకటన చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివి శ్రీనివాసరావు, ఆర్.శంకర్రావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు గోవాడ షుగర్ ఫ్యాక్టరీని ఆధునికరిస్తామని, తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఏడాదిన్నర పాలన గడిచినా నేటికీ హామీలు అమలు కాలేదన్నారు. జిల్లాలో పనిచేస్తున్న ఒకే ఒక్క గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కూడా ఈ సంవత్సరం క్రషింగ్ ప్రారంభించలేదని, దీనివలన 300 మంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. వెంటనే షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో షెడ్యూల్ పరిశ్రమల్లో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి కనీస వేతనాలు అమలు సంబంధించిన జిఓ సవరించకపోవడంతో కనీస వేతనాలు అమలు కాక లక్షలాదిమంది కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి పరిశ్రమలో పనిచేస్తున్న చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనకాపల్లి గ్రేటర్ మున్సిపాలిటీ జోన్లో డంపింగ్ యార్డ్ సమస్య తీవ్రంగా ఉందని, దానిని తరలించాలని కోరారు. ఫార్మా పరిశ్రమలో తరచూ ప్రమాదాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వాటిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

దట్టంగా పొగ మంచు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం – నర్సీపట్నం రోడ్డులో శుక్రవారం తెల్లవారుజాము నుండి ఉదయం 8 గంటల వరకు పొగ మంచు కమ్మేసింది. దీంతో రోడ్డుపై ప్రయాణించే వాహనాలు లైట్లు వేసుకొని వెళ్లాల్సి వచ్చింది. చలి తీవ్రత కూడా ఎక్కువగా ఉంది. చలికి అగ్గి మంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు.

సిఎం పర్యటనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 20న అనకాపల్లి పర్యటనను జయప్రదం చేయాలని విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎంవివి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి గోకివాడ కోటేశ్వరరావు, పిఏసిఎస్‌ల అధ్యక్షులు దొండకి అప్పలనాయుడు కోట సత్యనారాయణ, దొడ్డి కిషోర్, మళ్ల రెడ్డి బుజ్జి, కోరుకొండ రవికుమార్, పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-చోడవరం : విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి అప్పారావు నాయుడు అన్నారు. జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను చోడవరం బాలికల పాఠశాలలో శుక్రవారం డిఇఒ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠం బోధించినపుడు ఉపాధ్యాయులు గొప్ప గొప్ప వారి జీవన విధాన శైలిని తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని మండలాల నుండి విద్యార్థులు రూపొందించిన సైన్సు నమోనాలను ప్రదర్శించారు.

డిపిఎన్ పాఠశాలకు వెయిట్ లిఫ్టింగ్ సెట్ వితరణ

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1982–83 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి ఎస్.రవి శంకర్ తన తండ్రి గవరయ్య మాస్టరు జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.30 వేలు విలువ చేసే వెయిట్ లిఫ్టింగ్ కిట్‌ను సమకూర్చారు. ఈ కిట్‌ను శుక్రవారం పాఠశాల హెచ్ఎం ఎన్‌జెవి.ప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో పిడిలు వి.ప్రభాకర్, పి.కమల, విద్యా కమిటీ చైర్మన్ నక్కా నాగమణి, వైస్ ఛైర్మన్ చిన్న అప్పారావు పాల్గొన్నారు.

అన్నమయ్య పార్కును అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక శారద నది సమీపంలో ఉన్న అన్నమయ్య పార్కు పరిస్థితి దయనీయంగా మారి మలవిసర్జనకు నిలయంగా తయారైందని సిద్ధార్థ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగ భూషణం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో తోలేటి బుచ్చిబాబు, వినకోట నీలేషుగుప్తా, రొబ్బి మల్లేశ్వరరావు, బొడ్డు సోమరాజు, పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బాల వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దిబ్బిడి జెడ్‌పి హైస్కూల్‌లో శుక్రవారం బాలికలకు రావికమతం ఐసిడిఎస్ పిఒ మంగతాయారు ఆధ్వర్యాన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు పూర్తయిన తరువాత పెళ్లి చేసుకోవాలని సూచించారు.

యలమంచిలి టౌన్ : మున్సిపాలిటీ పరిధి సోమలింగపాలెం జెడ్‌పి హైస్కూల్‌లో బాల్య వివాహ నివారణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వలన కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాయిబాబా, ఐసిడిఎస్ అధికారి రమాదేవి, సచివాలయం మహిళా పోలీస్ అణుశ్రీ, పారా లీగల్ వాలంటీర్లు చిరంజీవి, ప్రసాద్ పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని తానాం బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో కిశోర్ బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లలిత కుమారి, సూపర్‌వైజర్ శ్యామల కుమారి, పాఠశాల ప్రిన్సిపాల్ రామ మోహిని, ఎంఎస్‌కె భారతి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : బాల్ వివాహ్ ముక్త్ భారత్ నూరురోజుల కార్యక్రమంలో భాగంగా కె.కోటపాడు జెడ్‌పి హైస్కూల్‌లో ఐసిడిఎస్ సెక్టార్ సూపర్ వైజర్ ఎల్‌బి.సుశీల ఆధ్వర్యాన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్‌వి.పద్మావతి, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు మంగళగిరి లక్ష్మి, గాలి గౌతమి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ, వివాహ ముక్తభారత్, స్టేట్ యాక్షన్ చైల్డ్ లేబర్, శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పూర్ణా మార్కెట్, ఆర్‌కె బీచ్, ఎంవిపి.కాలనీ ప్రాంతాల్లో వివిధ షాపులను తనిఖీ చేశారు. బాల కార్మికులను గుర్తించారు. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. చిన్న వయస్సులో పెళ్లిళ్ల జరగడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ పారా లీగల్ వాలంటీర్లు పేర్ల భాస్కరరావు, అబ్దుల్ మునీర్, భవాని, సత్యనారాయణ పాల్గొన్నారు.

మధురవాడ : బాల్య వివాహాల అనర్థాలు, నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై శుక్రవారం చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి ఆర్ సన్యాసినాయుడు పాల్గొని, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను వివరించారు.

సీతమ్మధార.: బాల్యవివాహ ముక్త భారత్ వందరోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జ్ఞానికేతన్ హై స్కూల్‌లో బాల్యవివాహ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. సమగ్ర బాలల పరిరక్షణ పథకం, వన్ స్టాప్ సెంటర్, సఖి సేవలు ఉమెన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్- 1098, ప్రీమేరిటల్ కౌన్సిలింగ్, టెల్ మనసు, పోక్సో యాక్ట్- 2012 తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సునీత కుమారి, బి.మమత, పిఒఎస్‌సి మాలతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్‌పై నేడు సిఎంతో మత్స్యకారుల చర్చలు

ప్రజాశక్తి - నక్కపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో రాజయ్యపేట మత్స్యకారులు శనివారం బల్క్ డ్రగ్ పై చర్చలు జరిపేందుకు అధికారులు లైన్ క్లియర్ చేసారు. కసింకోట మండలం తాళ్లపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో పాల్గొనేందుకు హాజరు కానున్న నేపథ్యంలో, హెూంమంత్రి వంగలపూడి అనిత మత్స్యకారులు ఇచ్చిన హామీ మేరకు సీఎంతో మత్స్యకారులు మాట్లాడేందుకు అవకాశం కల్పించారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రాజయ్యపేట గ్రామానికి చెందిన 30 మంది మత్స్యకారులతో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. రాజయ్యపేట గ్రామ సర్పంచ్ పిక్కి అప్పలనరస, జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపీటీసీ సభ్యులు పిక్కి తాతీలు లతో పాటు పలువురు మత్స్యకారులు కలెక్టర్ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు.సీఎంతో మత్స్యకారులు ఏ విధంగా మాట్లాడాలో అవగాహన కల్పించారు. శనివారం సాయంత్రం 3.05 గంటల నుండి 3.15 వరకు సీఎంతో మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు.పది నిమిషాల్లో ఆరుగురు మత్స్యకారులు క్లుప్తంగా సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని మత్స్యకారులకు కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో నర్సీపట్నం ఆర్డిఓ వి వి రమణ, తహసిల్దార్ నరసింహ మూర్తి, పోలీస్ అధికారులు ఉన్నారు.

ఇది ఇలా ఉండగా...బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు పోరుబాట పట్టిన విషయం తెలిసిందే. పోలీసుల ఆంక్షలు, నిబంధనలు విధించి నప్పటికీ భయ భ్రాంతులకు గురి కాకుండా మత్స్యకారులు తమ పోరాటాన్ని కొనసాగిస్తూ వచ్చారు. అయితే సీఎంతో చర్చలకు వెళ్లాలంటే ఆందోళన విరమించాల్సిందేనని హెూంమంత్రి వంగలపూడి అనిత మత్స్యకారులకు సూచించడంతో తప్పని పరిస్థితుల్లో మత్స్యకారులు తాత్కాలికంగా ఆందోళన విరమించాల్సి వచ్చింది.నక్కపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో నవంబర్ 24 వ తేదీన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మత్స్యకారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కమిటీగా ఏర్పడితే సీఎం చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకెళ్తానని, సీఎంతో చర్చలు జరిపిన అనంతరం, నచ్చకపోతే తమ ఆందోళనను యధావిధిగా కొనసాగించుకోవచ్చునని హెూం మంత్రి అనిత స్పష్టం చేయడంతో, అప్పటికి 71 రోజుల నుండి బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన ఆందోళనను నవంబర్ 24 నుండి విరమించారు. సీఎం వద్దకు వెళ్లేందుకు 61 మందితో కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. సీఎం అపాయింట్మెంట్ కుదరక పోవడంతో మత్స్యకారులు నేటి వరకు నిరీక్షించాల్సి వచ్చింది. శనివారం సీఎంతో మాట్లాడేందుకు కొంతమందికే అవకాశం కల్పించారు. సీఎంతో మత్స్యకారులు చర్చలు సఫలమా విఫలమా వేచి చూడాల్సిందే..



సమావేశానికి హాజరైన మత్స్యకారులు



వెంకన్నను దర్శించుకుంటున్న భక్తులు

గజ వాహనంపై వెంకన్న ఊరేగింపు

ప్రజాశక్తి -నక్కపల్లి: ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇత్తడి గజవాహనంపై శ్రీనివాసుడు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి ,భూదేవి సమేత వెంకన్న ఉత్సవమూర్తులను గజ వాహనం, గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకీలోను అధిష్టింప చేసి మాడవీధుల్లో అర్చక బృందం ఆధ్వర్యంలో తిరువీధి సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, అర్చకులు సంఘర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, నండూరిరాజ గోపాలాచార్యులు, పవన్, ఆలయ ఇన్ స్పెక్టర్ కూర్మేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బందికి ఘన సత్కారం

ప్రజాశక్తి: రావికమతం : రావికమతం మండలంలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధి హామీ సిబ్బందిని రావికమతం మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఘనంగా సన్మానించింది. మండలంలో చీములపాడు పంచాయతీ కళ్యాణపులోవ పోతు రాజబాబు ఆలయం వద్ద ఉపాధి హామీ ఏపీవో కాశి, కొండాజి, టెక్నికల్ అసిస్టెంట్లు మోహన్‌రావు, రమణ, కంప్యూటర్ ఆపరేటర్స్ శ్రీనివాసు, సత్యవేణిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఉమాశంకర్, టిఏలు బైరాగి, ఆశరయ్య, నూకరాజు, కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపు అవసరం

ఎంపిపి రాజారాం

ప్రజాశక్తి - మాడుగుల: వినియోగదారులు విద్యుత్ను పొదుపుగా వాడుకోవాలని ఎంపీపీ తాళపురెడ్డి రాజారాం సూచించారు. మాడుగులతో పాటు మండలంలోని జాతీయ ఇందన పొదుపు వారోత్సవాల్లో భాగంగా కేజేపురం, మాడుగుల, ఎం.కోడూరు, గాదిరాయి, కింతలి సబ్‌స్టేషన్ పరిధిలో రైతులు, ఎంపీటీసీలు సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులకు సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యుత్ శాఖ డీఈఈ అప్పారావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు విద్యుత్ను ఆదా చేసేవిధంగా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి రాజారాం

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి

ప్రజాశక్తి-రావికమతం: ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొత్తకోట పీహెచ్సీ వైద్యాధికారిని సురేఖ కోరారు. కొత్తకోట పిహెచ్సిలో వైద్య సిబ్బందితో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ, కొత్తకోట పిహెచ్సి పరిధిలో 1,980 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయాల్సి ఉందన్నారు. దీని కొరకు 33 బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఒక రోజులోనే పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని సురేఖ తెలిపారు. ఎమ్ ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, అంగనవాడి వర్కర్స్, ఆశలకు, తదితరులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి పాతాళ రామారావు పాల్గొన్నారు.

రోలుగుంట: ఈ నెల 21న ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి సర్వం సిద్ధం చేశామని రోలుగుంట మండలం బుచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు శివప్రసాద్, జానకిలు తెలిపారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలను గుర్తించామన్నారు. వీరందరికీ ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించుటకు మొదటి రోజు 25 గ్రామాల్లో 19 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి 76 మంది వైద్య సిబ్బంది నియమించామన్నారు. మూడవ రోజు 4749 గృహాల్లో సర్వే నిర్వహిస్తామన్నారు. పర్యవేక్షణ కు ఇద్దరు సూపర్‌వైజర్లను, ఒక మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులు కోరారు.

పిపిపి విధానాన్ని విరమించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి- పాడేరు: ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో పిపిపి విధానాన్ని అమలు చేసే యోచన ప్రభుత్వం విరమించుకోవాలని, గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసించుటకు ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోవాలని అల్లూరి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు పాంగి.జీవన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి కార్తీక్ శ్రీను డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల వద్ద శుక్రవారం పిపిపి విధానంపై ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విద్యా సంస్థలన్నింటినీ ప్రభుత్వమే నడిపించాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ విద్యా కేంద్రాలన్నిటిని ప్రైవేటు సంస్థల పరం చేయడం సరికాదన్నారు. పూర్తిగా పిపిపి విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను జారీ చేసిన సర్క్యులర్లన్నింటిని వెనక్కి తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, జాన్ పడాల్, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు, వెంకట్ విద్యార్థులు పాల్గొన్నారు.

వితంతువులకు పింఛన్ మంజూరు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి -నక్కపల్లి: ప్రభుత్వం వితంతు పింఛన్‌లు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎం రాజేష్ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, భర్తను కోల్పోయిన వితంతు మహిళలు జీవనాధారం లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వితంతు మహిళల పట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఎందుకు అమలు జరపటం లేదన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో ఈనెల 20 శనివారం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల దేవి తెలిపారు. మండలంలో గొలుగొండ, చోద్యం, చీడిగుమ్మల రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు ధాన్యం బయట దళారులకు అమ్మి మోసపోవదద్దని సూచించారు. రైతులు ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతాయని పేర్కొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న బృందం సభ్యులు

గ్రామ మాస్టర్ ప్లాన్‌పై సమావేశం

ప్రజాశక్తి-రోలుగుంట: మండల కేంద్రంలో గ్రామ మాస్టర్ ప్లాన్ తయారీ నిమిత్తం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ గౌర దాస్ మహాపాత్రోలతో కూడిన ఐఐటీ ఖరగ్పూర్ బృందం హాజరయ్యారు. ఈ సందర్భంగా నిపుణుల బృందం గ్రామంలో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాల స్థితిగతులపై పంచాయతీ సెక్రటరీ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ప్రతీ గ్రామం అన్ని రంగాలలో మౌలికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అంశాలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న అధికారులు

మహాలక్ష్మినాయుడుకు ఘన సత్కారం

ప్రజాశక్తి -రావికమతం: ఏలూరు జిల్లా తోటపల్లి హీల్ పారడైజ్ స్కూల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెసిడెన్షియల్ కార్యక్రమంలో భాగంగా రావికమతం మండలం మేడివాడ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్, ప్రత్యేక ఉపాధ్యాయులు బొడ్డు మహాలక్ష్మి నాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష అడిషనల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఎక్సెప్షనల్ లెర్నింగ్ ఫౌండర్, సీఈవో డాక్టర్ జీనో, రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం అధికారి డాక్టర్ వై. నరసింహం చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేసి సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయడంలో మహాలక్ష్మి నాయుడు కీలకపాత్ర పోషించారని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్స్, ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐఈఆర్పిలు పాల్గొన్నారు.


స్టడీ మెటీరియల్‌ను ఇస్తున్న సర్పంచ్, ఛైర్మన్

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

ప్రజాశక్తి- రావికమతం: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు కొత్తకోట హైస్కూల్ కు చెందిన ఉపాధ్యాయుడు రాజేంద్ర 10వ తరగతి స్టడీ మెటీరియల్‌ను స్థానిక సర్పంచ్ గెంజి మంగ మోదినాయుడు, పాఠశాల చైర్మన్ అద్దిపల్లి అప్పలనాయుడు చేతుల మీదుగా శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. అలాగే మేడివాడ హైస్కూల్ విద్యార్థులకు సుమారు 50 పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, పేద పిల్లలకు పదివేల రూపాయలు ఖర్చు చేసి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎల్. అనంతలక్ష్మి, చైర్మన్ అద్దిపిల్లి అప్పలనాయుడు, ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, రమణమూర్తి, అప్పారావు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నేతలు, అధికారులు

పీసా చట్టంపై శిక్షణ

ప్రజాశక్తి-నాతవరం:మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పెసా చట్టంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో మాధవనగరం, కేవీ. శరభవరం, చమ్మచింత, సరుగుడు, సుందరకోట పంచాయతీలకు చెందిన 10 పెసా గ్రామాల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఓటీలు బత్తుల రమేష్, చిన్నారావు, కళ్యాణ్‌లు పాల్గొని పెసా చట్టంలోని నిబంధనలు, గ్రామసభల పాత్ర, ప్రజాప్రతినిధుల బాధ్యతలు, గిరిజనులకు కల్పించిన హక్కులపై వివరించారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, పెసా చట్టం గిరిజన గ్రామాల్లో నివసించే ప్రజల హక్కుల పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి ఈ చట్టాన్ని సమగ్రంగా అవగాహన చేసుకొని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, ఎపిఎం ఎం.కనకరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి, మండల పరిషత్ పరిపాలనాధికారి పార్థసారధి పాల్గొన్నారు.

యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-రావికమతం:రావికమతం మండల యుటిఎఫ్ నూతన అధ్యక్షునిగా గంజి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పి.అప్పారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల వనరుల కేంద్రం కార్యాలయంలో జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి కే. సతీష్ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా గంజి నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శిగా పి.అప్పారావు, గౌరవాధ్యక్షుడులుగా వ్యాపార సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలుగా సిహెచ్ దుర్గ లక్ష్మి, సహాయ అధ్యక్షులుగా ఎం.వి రమణామూర్తి, కోశాధికారిగా ఎం.అప్పారావు, పలువురు కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష ,కార్యదర్శులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పైన నిరంతరం కష్టించి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఆడిట్ సభ్యులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ' చట్ట సవరణపై..

సిపిఎం నిరసనల వెల్లువ



అచ్యుతాపురంలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు


అనకాపల్లిలో నిరసన చేపడుతున్న నేతలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట సవరణకు వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం అచ్యుతాపురంలోని మహాత్మా గాంధీ విగ్రహం ఆవరణలో ఆ పార్టీ నాయకులు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ 2005లో వామపక్ష పార్టీల చొరవతో యుపిఎ-1 ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం ద్వారా 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేవని తెలిపారు. ఈ చట్ట సవరణతో కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే నిధులు ఇస్తుందని, 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అంతే కాకుండా కూలీల హక్కుగా కాకుండా అన్ని పథకాల్లో ఇదో పథకంగా మార్చివేశారని, దీని వల్ల ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి రానుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని దెబ్బతీసేలా ఈ చట్టాన్ని సవరించారని, దీనిని అందరూ వ్యతిరేకించి ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఆర్.రాము, నాయకులు కర్రి అప్పారావు, బి.రంగారావు, కె.సోమునాయుడు, ఆర్.లక్ష్మి, కె.కాసులమ్మ, చెల్లుబోయిన అప్పారావు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.


వడ్డాదిలో...

అనకాపల్లి : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిపిఎం నాయకులు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకర్రావు మాట్లాడుతూ చట్టబద్ధ హక్కుగా ఉన్న ఎంజిఎన్ఆర్ఇజిఎను రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, పి.ఉమామహేశ్వరరావు, నాయకులు కర్రి అప్పారావు, గండి నాయనబాబు, కె.తేలయ్యబాబు, పెంటకోట శ్రీనివాసరావు, సిహెచ్ రామకృష్ణ, పాంగి చలపతి తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : ఎంజిఎన్ఆర్ఇజిఎను దానిని పథకంగా మార్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వ నిరంకుశ చర్యలను ఖండిస్తూ శుక్రవారం చోడవరం కొత్తూరు జంక్షన్‌లో గాంధీ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్‌వి.నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ, ఆర్.దేముడు నాయుడు, రైతు సంఘం నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



పరవాడలో...

వడ్డాది : సిఐటియు బుచ్చియ్యపేట మండల కార్యదర్శి పి.సాంబశివరావు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులు స్థానికంంగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎను యథావిధిగా కొనసాగించే విధంగా ప్రధాని మోడీ మనస్సు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు


చోడవరంలో..

పరవాడ : పరవాడ మండలం గౌతు లక్షన్న నగర్‌లోని ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ, నాయకులు ఎస్.రాజారావు, కే మంగ, బి వరలక్ష్మి, వి తేజస్వి, బి సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

నర్సీపట్నం రూరల్: ఉపాధి హామీ చట్టం సవరణపై పట్టణంలోని ఎన్టీఆర్ గాంధీ విగ్రహం వద్ద సిపిఎం నేతలు నిరసన చేపట్టారు. వామపక్ష పార్టీల ఒత్తిడితో ఉపాధి చట్టం చేయించి, దేశవ్యాప్తంగా అమలు చేయించడం జరిగిందన్నారు.. అప్పటినుంచి దేశంలో కోట్లాదిమంది పేద ప్రజలు ఈ చట్టాన్ని ఆధారం చేసుకుని జీవిస్తున్నారన్నారు. కరోనా వంటి కష్ట కాలంలో పేదలు బతకడానికి ఎంతో ఆసరాగా నిలిచిందన్నారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి చట్టానికి తూట్లు పొడిచేందుకు కుట్రలు చేస్తూ వస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిర్వహణ బాధ్యత నుండి పూర్తిగా తప్పుకునేందుకు 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరాయించాలని చెపుతోందన్నారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టే ఉపాధి చట్టాన్ని సవరణ చేయడం సరికాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, గౌరి, సూర్యప్రభ, ఈరెల్లి చిరంజీవి, శివ, గోవింద్, నానాజీ పాల్గొన్నారు.



నర్సీపట్నంలో...

లేబర్ కోడ్స్ కార్మికుల పాలిట యమపాశం

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ

ప్రజాశక్తి-చోడవరం : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికుల పాలిట యమపాశంగా మారనున్నాయని, వీటిని యావత్ కార్మిక లోకం వ్యతిరేకించాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ పిలుపునిచ్చారు. పీపుల్స్ ఫర్ ఇండియా అనకాపల్లి జిల్లా ఆధ్వర్యంలో చోడవరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల లాభాల కోసం తాకట్టు పెడుతుందని విమర్శించారు. ఈ బిల్లులు అమలైతే భవిష్యత్తులో కార్మికులకు భరోసా ఉండదు సరి కదా యావత్ కార్మిక లోకం బానిసత్వంలోకి నెట్టబడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కార్మికులకు పోరాడే హక్కు ఉందని, దీనివలన ఎంతో కొంత కార్మికులకు మేలు జరిగేదని, భవిష్యత్తులో కార్మికులు వీటన్నింటికీ దూరం అవడమే కాకుండా పని హక్కు కూడా కోల్పోతారని పేర్కొన్నారు. వీటికి వ్యతిరేకగా అన్ని యూనియన్ల ఉద్యోగులు, కార్మికులు, సంఘటితంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి చోడవరం శాఖ అధ్యక్షులు శ్రీలత, ఉపాధ్యక్షులు జెఎన్ శాస్త్రి, కార్యదర్శి భూపతి అప్పారావు, అనకాపల్లి జిల్లా పీపుల్స్ ఫారం కన్వీనర్ జిఎస్ కామేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్వీ నాయుడు, జీవి మదన్ మోహన్‌రావు, జె నూకరాజు, సంధ్య, నవీన్, వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అజశర్మ

ప్రతిభ కనబరిచిన పోలీసులకు అవార్డులు

ప్రజాశక్తి-సబ్బవరం : ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీన మండలంలోని బాట జంగాలపాలెం వద్ద సగం కాలిన గుర్తు తెలియని మహిళా మృతదేహం కేసును శాస్త్రీయ ఆధారాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఛేదించిన అనకాపల్లి జిల్లా పోలీసులకు ఏబిసిడి (అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్) అవార్డు లభించినట్లు స్థానిక సీఐ జి రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా పర్యవేక్షణలో తమకు లభించిందని పేర్కొన్నారు. ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా, పరవాడ డిఎస్పి విష్ణుస్వరూప్, సబ్బవరం సిఐ జి రామచంద్రరావు, సబ్బవరం ఎస్సై పి.సింహాచలం, మునగపాక ఎస్సై పి. ప్రసాదరావు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ టి. రమేష్‌లకు ఈ అవార్డు లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై సింహాచలమును, సీఐ రామచంద్రరావును అభినందించారు.